ప్రజాశక్తి
శనివారం 07 అక్టోబర్ 2023
5
కర్నూలు





రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

బాధితుల మొర ఆలకించేదెవరు..?

- ఆరోగ్యశ్రీ కార్యాలయం వద్ద స్పందించడం లేదు - ఎప్పుడు వెళ్లినా గదికి తాళం

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

కర్నూలు సర్వజన ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ కార్యాలయం వద్ద బాధితుల మొర వినేవారు లేరు. రోగులు సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్నాక బిల్లుల రశీదులు పెట్టుకుంటే డబ్బులు చెల్లిస్తామని అధికారులు ప్రకటించారు. కాని అక్కడికి వచ్చే బాధితులకు కనీసం సమాధానం చెప్పేవారే కరువయ్యారు. ఎప్పుడు వచ్చినా గదికి తాళం వేసి ఉంచుతున్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలు, పలు రకాల ఆపరేషన్లు చేయించుకున్న సమయంలో కొన్ని రకాల మందులు స్కానింగులకు వైద్యులు బయటకు రాస్తారు. వాటిని బయట కొనుగోలు చేసి ఆపరేషన్ కింద ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాల్సిన మందులు స్కానింగులు రోగులే డబ్బు చెల్లించి బిల్లుల రశీదులు తీసుకొని వచ్చి వాటిని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటారు. ప్రభుత్వం పరిశీలించి రోగులు పెట్టుకున్న ఖర్చులను తిరిగి చెల్లిస్తుంది. ఈ ప్రక్రియను చేయించుకోవడానికి బాధిత రోగుల బంధువులు ఆరోగ్యశ్రీ పథకం కార్యాలయం వద్దకు జిల్లా నలుమూలల నుండి వస్తారు. వస్తే అక్కడ సంబంధిత ఉద్యోగి మధ్యాహ్నం 12:30 గంటల నుంచి 2 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంది. ఆ గంటన్నర సమయం పాటు ఏ ఒక్కరూ అక్కడ లేకపోవడంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధిత రోగుల బంధువులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై సంబంధిత ఉద్యోగిని వివరణ కోరగా తాను నాలుగు రోజులుగా సెలవులో ఉన్నానని తెలిపారు. ఇలాంటి సమయంలో సెలవు పెట్టిన ఉద్యోగి స్థానంలో మరొక ఉద్యోగిని నియమించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. జిల్లా నలుమూలల నుండి వ్యయ ప్రయాసలకోర్చి బిల్లును తీసుకొని వస్తే ఇక్కడ ఏ ఒక్కరు స్పందించకపోవడంతో కొందరు వారాలు వారాలు కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉద్యోగులు సెలవు పెడితే వారి స్థానంలో. ప్రత్యమ్నాయంగా మరొకరిని నియమించి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగుల బంధువులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని బాధితులు కోరారు.



ఆరోగ్యశ్రీ కార్యాలయం వద్ద బిల్లులు అందజేయడానికి వచ్చిన రోగి బంధువులు

రూ.30 వేలు ఖర్చు చేశాను

-అబ్దుల్ మజీద్, కర్నూలు వన్ టౌన్



మా నాన్న మౌలాలికి 52 సంవత్సరాలు ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్ చేయించాను. సుమారు రూ. 30 వేలు అప్పుచేసి ఖర్చు చేశాను. బిల్లులు త్వరగా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటే వచ్చే డబ్బులు అప్పు ఇచ్చిన వారికి చెల్లించాలనుకున్నాను. ఆరోగ్యశ్రీ కింద ఖర్చు చేసిన బిల్లులు చేత పట్టుకొని రోజూ ఈ కార్యాలయం వద్దకు వచ్చి వెళుతున్నాను. గత ఐదు రోజుల నుంచి వస్తున్నా ఇక్కడ ఎవరు సమాధానం చెప్పేవారు లేరు.

ఆరోగ్యశ్రీ కార్యాలయం వద్ద బాధ్యతగా ఎవరూ లేరు

-శ్రీనివాసులు, నూనెపల్లె. నంద్యాల జిల్లా



నా కుమారుడు యోగవర్ధనాచారికి అపెండిక్స్ ఆపరేషన్ చేయించాను. ఆపరేషన్‌ను సుమారుగా రూ.15000 ఖర్చు అయింది. చేసిన ఖర్చులు ప్రభుత్వం తిరిగి ఇస్తుందనే సమాచారం తెలియక బిల్లులకు రశీదులు తీసుకోలేదు. చివరి సమయంలో ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని చెప్పడంతో కేవలం రూ.4 వేలు మాత్రమే బిల్లులు తీసుకున్నాం. ఈ బిల్లులను ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుందామని వారం రోజులుగా తిరుగుతున్నా ఇక్కడ రోజూ కార్యాలయం మూత పడి ఉంటుంది. ఆపరేషన్‌కు చేసిన ఖర్చు తిరిగి వచ్చిన అది దారి ఖర్చుకు సరిపోయేలా ఉంది. ఆరోగ్యశ్రీ కార్యాలయం వద్ద ఎవరు బాధ్యతగా సమాచారం అందించేవారు లేరు.

విద్యలో మార్పులు
సమాజహితంగా ఉండాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విద్యలో మార్పులు రావాలని, అవి విద్యార్థులకు ప్రజలకు సమాజానికి ఉపయోగపడాలని ఎఐఎస్ఇసి జిల్లా అధ్యక్షులు టి.వెంకటరెడ్డి అన్నారు. ఉన్నత విద్యలో మార్పులు, నాలుగేళ్ల డిగ్రీ - భవిష్యత్తు పరిణామాలపై ఆలిండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ (AISEC) ఆధ్వర్యంలో కర్నూలు టిజివి కళాక్షేత్రంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎఐఎస్ఇసి జిల్లా అధ్యక్షులు టి.వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యలో మార్పులు రావాలని అయితే అవి విద్యార్థులకు, ప్రజలకు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ప్రజాభిప్రాయాన్ని ఖాతరు చేయకుండా, క్షేత్రస్థాయిలోని పరిస్థితులను గమనించకుండా ఏకపక్షంగా నాలుగేళ్ల డిగ్రీని ప్రవేశపెట్టడం ప్రజాస్వామికం కాదన్నారు. ఇది మొత్తం ఉన్నత విద్య మౌలిక సూత్రాలను దెబ్బతీసేలా ఉందని తెలిపారు. ముఖ్య ఉపన్యాసకులుగా హాజరైన ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర నాయకులు ఎం.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానం, శాస్త్రీయ దృష్టి, మేధస్సు, నైతిక బలం లేని వారిగా ఎఐపి విధానం తయారు చేస్తుందన్నారు. కొన్ని స్కిల్స్ నేర్చుకున్నంత మాత్రాన ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగవని, ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారా మాత్రమే అది సాధ్యమని చెప్పారు. మొత్తంగా నూతన విద్యా విధానం 2020 గ్రామాలలో పేద విద్యార్థులను కనీసం ఐదవ తరగతి వరకు కూడా చదవకుండా చేస్తుందని, డిగ్రీలో కూడా చదువు లేకుండా చేస్తుందని మొత్తంగా విద్యా వ్యవస్థ నాశనం అయిపోయే పరిస్థితి వస్తుందన్నారు. కాబట్టి ఈ నూతన విద్యా విధానం - 2020 కి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిల్వర్ జూబ్లీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. నాగరాజు మాట్లాడుతూ డిగ్రీ విద్యావ్యవస్థలో అకాడమీ , సిలబస్ ఫ్రేమింగ్ కి సంబంధించిన అంశాల గురించి బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆధ్వర్యంలో చర్చించాలని, ఇందులో ఎలాంటి చర్చలు చేయకుండా, యూనివర్సిటీలకు ఉన్న స్వయంప్రతిపత్తిని కాలరాస్తూ అప్రజాస్వామికంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ నియంతృత్వం కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుత డిగ్రీ కోర్సుల్లో బేసిక్ కోర్ సబ్జెక్టుల గ్రూపు కాంబినేషన్ దెబ్బతీస్తూ స్కిల్ పేరు మీద అన్ని రకాల టెక్నికల్ కోర్సులను తీసుకువచ్చి, విద్యార్థుల్లో ఎలాంటి జ్ఞానం, నైతిక విలువలు, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని దెబ్బతీసేలా ఉందని తెలిపారు. మాజీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.ఓంకార్ మాట్లాడుతూ నాలుగేళ్ల డిగ్రీ నుండి ఐదు రకాల అర్హతలు ఉన్న విద్యార్థులు బయటికి వస్తారని, దీని కారణంగా పేద, కింది, మధ్య తరగతి కుటుంబాల పిల్లలు ఆర్థిక భారం దృష్ట్యా మధ్యలోనే చదువులు ఆపేసే ప్రమాదం ఉందని అన్నారు. ఎఐఎస్ఇసి జిల్లా కార్యదర్శి వి. హరీష్ కుమార్ రెడ్డి, బహుజన ఉపాధ్యాయ సంఘం నాయకులు డి.రామశేషయ్య, రిటైర్డ్ అధ్యాపకులు సి.రమేష్, ఎపిటిఎఫ్1938 రాష్ట్ర అధ్యక్షులు హృదయరాజు, నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఎం. బాలన్న, జనవిజ్ఞాన వేదిక నాయకులు శేషాద్రిరెడ్డి, విద్యార్థి నాయకులు మల్లేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మాట్లాడారు.

అర్జీలను త్వరగా పరిష్కరించండి

- కలెక్టర్ డాక్టర్ సృజన
- 'స్పందన-జగనన్నకు చెబుదాం'లో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-ఆలూరు

బాధితులు ఇచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన జిల్లా, మండలస్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం 'స్పందన-జగనన్నను చెబుదాం' కార్యక్రమాన్ని ఆలూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. కలెక్టర్ సృజన, జెసి నారపురెడ్డి మౌర్య, ఆర్‌డిఒ మోహన్ దాస్ ఆధ్వర్యంలో అర్జీలను స్వీకరించారు. ఆలూరు మండలానికి చెందిన 67 మంది ఫిర్యాదులు అందజేశారు. ఇందులో ఎక్కువగా రెవెన్యూ, పింఛను, విద్యా సమస్యలపై అర్జీలు అందినట్లు తెలిపారు. హులేబీడు గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీలో ఆర్‌సిఎం ఎయిడెడ్ పాఠశాలను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలగా మార్పు చేశారని, 126 మంది విద్యార్థులకు సరైన ఉపాధ్యాయులు లేరని, ఒక తరగతి గదిలోనే ఉంటున్న విద్యార్థుల కోసం అదనపు తరగతి గది ఏర్పాటు చేసి, ఉపాధ్యాయులను నియమించి, పాఠశాలకు ప్రహరీ, నీటివసతి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. ఖరీఫ్‌లో వర్షాలు సకాలంలో కురవక పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. పెద్దహోతూరు గ్రామంలోని 6వ వార్డులో వాల్మీకులు, ముస్లింలు, నాయీ బ్రహ్మణులు ఉండే వీధుల్లో రోడ్లు లేక ఇళ్ల నుంచి, వర్షపు నీటితో మురుగు ఏర్పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, సిసి రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని సిపిఎం వార్డు సభ్యులు మైనా, కాలనీ వాసులు కోరారు. ఆలూరు ప్రభుత్వ డిగ్రీ, ఐటిఐ కళాశాలకు నిధులు కేటాయించి, నూతన భవనం ఏర్పాటు చేయాలని, నిధులు లేక ఆగిపోయిన పాలిటెక్నిక్ కళాశాలను పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా, మండల స్థాయి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

రెడ్డి ఏజెన్సీపై లేబర్ అధికారులు
చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు కార్పొరేషన్‌లో పనిచేస్తున్న క్లాప్ డ్రైవర్లకు పెండింగ్ జీతాలు ఇచ్చి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ కొత్త బస్టాండ్ సుందరయ్య సర్కిల్‌లో సిఐటియు నగరకమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. క్లాప్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఇస్మాయిల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.అంజిబాబు, నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, నగర కార్యదర్శులు సిహెచ్ సాయిబాబా, మారెళ్ళ రామాంజనేయులు మాట్లాడారు. పెండింగు వేతనాలు ఇప్పించాలని క్లాప్ డ్రైవర్లు గత 15 రోజులుగా శాంతియుతంగా పోరాటం చేస్తుంటే ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు, మున్సిపల్ అధికారులకు కలెక్టర్‌కు, దశలవారీగా వినతి పత్రాలు ఇచ్చినా ప్రయోజనంలేదన్నారు. లేబర్ కమిషన్‌కు వినతి పత్రం ఇవ్వగా వారు స్పందించి రెడ్డి ఏజెన్సీ, గత నెల 23న కార్మికులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటుచేసి చర్చలు జరిపి రెడ్డిఏజెన్సీ వారు క్లాప్ డ్రైవర్లకు పెండింగ్ జీతాలను ఈనెల ఐదు లోపు చెల్లించేలా ఒప్పందం కుదిరిందన్నారు. లేబర్ అధికారులు ఒప్పందం చేసిన కూడా ఈరోజు వరకు కార్మికులకు రెడ్డిఏజెన్సీ జీతాలు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. కార్మికుల కుటుంబాలు ఆకలితో కుటుంబాలను పోషించుకొనలేక సతమతమవుతుంటే చోద్యం చూస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వ్యవహరిస్తున్నారు. కర్నూలు నగరంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయిందన్నారు. చెత్తను ఎత్తక పోకపోవడం వలన ప్రజలు చెత్తనుకాలువలో వేయడం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు ప్రబలిప్రజలి ప్రాణాలు పోతున్నా నాకేం పట్టదు అన్నట్లు కమిషనర్, హెల్త్ ఆఫీసర్ వ్యవహరిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. క్లాప్ డ్రైవర్లను విధుల్లోకి తీసుకొని పెండింగ్ జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ఉద్యమం మరింత ఉధృతంగా జిల్లా వ్యాపిత ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు.



నిరసన చేపడుతున్న నాయకులు

కర్నూలు జిల్లా రైతుల గోడు
ప్రభుత్వానికి పట్టదా..?

ప్రజాశక్తి-కోడుమూరు

నిత్యం కరువుకు గురయి రైతులు గగ్గోలు పెడుతుంటే ఈ ప్రభుత్వాలకు పట్టదా అని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా సాగు విస్తీర్ణం బాగా తగ్గిందని, దిగుబడులు కూడా తగ్గాయని, ఎక్కడ చూసినా బీడు పోలాలు దర్శనమిస్తున్నాయని, అయినా ప్రభుత్వం పట్టీపట్టినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాను కూడా కరువు జిల్లాగా ప్రకటించలేదన్నారు. ముఖ్యంగా వెనుకబడిన కర్నూలు జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఆందోళన చేసినప్పటికీ కరువు సహాయక చర్యలు ఏమాత్రం చేపట్టలేదన్నారు. రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. పంటల బీమా ప్రైవేటు వాళ్ళకు అప్పజెప్పి రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని, బీమా పరిహారం అందక గత సంవత్సరం రైతులు నష్టపోయారని, ప్రభుత్వమే బీమా పరిహారం చెల్లిస్తానని చెప్పి ప్రైవేటు వారికి అప్పజెప్పడం కోసం జిఒ 65 ని విడుదల చేశారని, తక్షణమే ఆ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో రైతు సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేయాలన్నారు. సమస్య ప్రాతిపదికన రైతులందరిని ఐక్యం చేసి రైతుల సమస్య పైన ఉద్యమించాలని సూచించారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ మాట్లాడుతూ ప్రాజెక్టులు నిర్మాణం చేయకపోవడం, జిల్లాలో జింకల పార్కు ఏర్పాటు చేసి రైతులకు నష్టం జరగకుండా జింకల పార్కులోకి జింకలను తరలించాలన్నారు. నాలుగు లైన్లు ఆరు లైన్ల రోడ్డులో భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలన్నారు. వేదవతి రిజర్వాయరును తక్షణమే నిర్మించాలని, వేదవతి ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని, పత్తికొండ ప్రాంతంలో టమాటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి టమేటా రైతులను ఆదుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బీదరవిచంద్రయాదవ్, సోమిశెట్టి , మల్లెల రాజశేఖర్

'యువత భవిత పై దాడి చేయడమే' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా కార్యాలయంలో 'స్కిల్ డెవలప్మెంట్ పై నిందలు వేయడమంటే - యువత భవిత పై దాడి చేయడమే' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు నరసింహాయాదవ్, నాగేంద్ర, ప్రభాకర్ చౌదరి, నవీన్ రాజు యాదవ్ పాల్గొన్నారు.



వైసిపి నుంచి టిడిపిలోకి పది కుటుంబాలు

కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత

కర్నూలు హాస్పిటల్ : కల్లూరు మండలం రేమాడురు గ్రామానికి చెందిన వైసిపి మద్దతుదారులు ఉపసర్పంచి చంద్రతోపాటు 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. వైసిపి ఉప సర్పంచి చంద్ర, వార్డు మెంబర్లు నాగరాజు తోపాటు 10 కుటుంబాలు మండల కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌ఛార్జి గౌరు చరిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గౌరు చరిత వారందరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆరుగురు జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కర్నూల్ నగరంలోని బుధవారం పేట హబీబ్ ముబారక్ నగర్‌లో హంద్రీ నదిలో కంపచెట్లలో జూదమాడుతున్న ఆరుగురుని అరెస్టు చేశామని మూడో పట్టణ సిఐ డి.మురళీధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో బుధవారపేటకు చెందిన ఎరుకల కళ్యాణ్, బొల్లారు సురేష్, బొల్లారు సురేంద్ర, సురసురసాయి, లక్ష్మన్న, సురసుర వంశీ ఉన్నారని పేర్కొన్నారు. ఎస్ఐ వెంకట సురేష్ మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర గంటల సమయంలో అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 3200, 52 పేక ముక్కలను స్వాధీనం చేస్తున్నామన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన : హాఫీజ్‌ఖాన్

ప్రభుత్వం చేసిన ప్రతి మేలును వివరించండి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఏ.హఫీజ్ ఖాన్ అన్నారు. కర్నూలు నియోజకవర్గం లోని రాయల్ ఫంక్షన్ హాల్ లో 18, 22,25,42వ నుండి 52వ వార్డ్ వరకు సంబంధించి 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే ' అనే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,వాలంటీర్ల, కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జులు, వైసిపి ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, వైద్య, విద్య రంగాలకు ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలకు వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన మోసాలను ఎత్తి చూపాలన్నారు. నాటి, నేటి ప్రభుత్వ పనితీరులో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచాలన్నారు. కార్పొరేటర్లు స్థానిక వార్డు నాయకులు సచివాలయం పరిధిలో ఎన్ని ఇల్లు ఉన్నాయో అన్ని ఇళ్లకు జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఎవరికి, ఎవరికి ఎంత లబ్ధి అనేది వారికి స్పష్టంగా అర్థం చేయించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అనంతరం మన సచివాలయంలో వైసిపి జెండాను ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆత్మీయంగా పలకరించుకుంటూ జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరించాలని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఏ.హఫీజ్‌ఖాన్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఏ.హఫీజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం 23వ వార్డ్ 59వ సచివాలయం పరిధిలో శ్రీరామ్ నగర్ లోని (వాడెరా కాలనీ) సాయంత్రం కొనసాగిన గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. వార్డు వైసిపి నాయకులు సూచిత రాణి, సునీల్, ఏసన్న, గిరిధర్, ప్రవీణ్ ,బాలరాం, మద్దిలేటి , అరుణ్ , అజయ్, వాలి, రఫీక్, సుచరిత, సుహాసిని, శాంతబాయ్, భాగ్యమ్మ, నాగరాజ్ ముఖ్య నాయకులు రైల్వే ప్రసాద్, సంతోష్ కిరణ్, స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిలిన వైద్యాధికారులు

ప్రజాశక్తి వార్తకు స్పందన డెంగీపై చర్యలు

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలంలో గత పదిరోజులుగా విషజ్వరాల బారిన పడి ప్రజలు అస్వస్థతకు గురై అస్వస్థుల పాలయ్యారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా అక్కడ డెంగీ లక్షణాలున్నట్లు వైద్యులు చెప్పగా అప్రమత్తం అయ్యారు. ఇక్కడే ఓ మహిళ గురువారం మృతి చెందగా శుక్రవారం వైద్యులు, అధికారులు మలేరియా అధికారి చంద్రశేఖర్ రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ రంగస్వామి, ఇఒఆర్‌డి సందీప్, హెల్త్ ఎడ్యుకేటర్ ఆదినారాయణ, ఎఎన్ఎం, ఆశాలు పంచాయతీ సిబ్బంది మురుగును ఎత్తివేసి, ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు.

గుండెపోటుతో సిసి మృతి

ప్రజాశక్తి-సి బెళగల్



సిబెళగల్ లో వెలుగు సిసిగా పనిచేస్తున్న నాగేంద్ర (43) శుక్రవారం విధుల్లో ఉండగానే గుండె పోటుతో మతి చెందారు. యధావిధిగా విధులకు వచ్చి పొదుపు మహిళల సమస్యలు పరిష్కరిస్తుండగా ఛాతిలో నొప్పి అంటూ కుప్పకూలిపోయాడు. సహచర సిబ్బంది 108 ద్వారా కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా నాగలాపురం వద్ద తీవ్ర అస్వస్థతకు గురయి శ్వాస విడిచాడు. నాగేంద్ర మిడుతూరు మండలం పైపాడు గ్రామం కాగా భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు వెలుగు సిబ్బంది తెలిపారు.

ప్రజారోగ్యమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-తుగ్గలి



ప్రజా ఆరోగ్యమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. శుక్రవారం ముక్కెళ్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీదేవి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పేదలకు పైసా ఖర్చు లేకుండా గ్రామాల్లోని ప్రత్యేక వైద్య నిపుణుల చేత వైద్యం అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు శిబిరానికి వచ్చి ఉచితంగా వైద్య సేవలు పొందాలని గ్రామస్తులకు తెలిపారు. వైద్యాధికారులు ప్రవీణ, హరిత, ఎంపిడిఒ సావిత్రి, ఎంపిటిసి రాసులమ్మ, పంచాయితీ కార్యదర్శి కార్తీక్, నాయకులు గిడ్డయ్య, వెంకటేష్, మునెప్ప, లక్ష్మణస్వామి, రంగడు, అటక రంగన్న, చంద్రన్న, నాగభూషణం రెడ్డి, వైద్యసిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలి : టిడిపి



దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆశోక్‌కుమార్

ప్రజాశక్తి-పత్తికొండ

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను ఎత్తివేయాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. పత్తికొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కెఇ. శ్యామ్‌బాబు ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ పత్తికొండ పట్టణంలో నాలుగు స్తంభాల కూడలి దగ్గర టిడిపి నాయకులు ఉరితాళ్లతో నిరసన తెలిపారు. రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని, సైకో ముఖ్యమంత్రిని ఓడించి చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాలని అన్నారు. రాబోయే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.రిలే నిరాహార దీక్షలో లింగనేనిదొడ్డి గ్రామ టిడిపి నాయకులు రాముడు, దేవేంద్ర, చిన్న పులికొండ, సుంకన్న, తిమ్మప్ప, అంజినప్ప, రామంజిని, సుధాకర్, కేశవులు, గోవిందు, చిన్నోడు, తెలుగుదేశం పార్టీ తుగ్గలి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట రాముడు చౌదరి, మాజీ ఎంపిటిసి వెంకటేష్, కిష్టయ్య, బొందిమడుగుల ప్రతాప్ యాదవ్, కృష్ణమూర్తి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరులో ట్రాక్టర్లతో ర్యాలీ

గూడూరు : చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్‌కుమార్, మాజీ కెడిసిసి డైరెక్టర్ రాజారెడ్డి శుక్రవారం ట్రాక్టర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దౌర్జన్యాలకు అంతులేకుండా పోతుందని, వైసిపి ప్రభుత్వంపై టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుపై స్కిల్ స్కాం అని బూటకపు కేసులలో అక్రమంగా అరెస్టు చేశారన్నారు. రైతు సంఘం కార్యదర్శి రేవుల గోవిందు, అయ్యవారి నాయుడు, చెట్టుకింద నారాయణ, వెలగల రామచంద్రుడు, టి.నాగరాజు, తెలుగు యువత ఉపాధ్యక్షులు వై.నాగరాజు, బివి.కిషోర్‌వర్మ, వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు సంఘాల మధు, తెలుగు శ్రీనివాసులు గుడిసె కర్ణ, వల్లబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు




మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి

ప్రతి కుటుంబానికీ న్యాయం చేశాం

- వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణస్వామి

ప్రజాశక్తి - చిప్పగిరి

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ పార్టీలకు అతీతంగా ఏదో ఒక రూపంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి న్యాయం చేశారని వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణస్వామి తెలిపారు. శుక్రవారం చిప్పగిరిలో వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య ఆధ్వర్యంలో 'ఎపికి జగనన్నే కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి జూటూరు హేమలత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా నారాయణస్వామి, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడారు. మండలంలో వాలంటీర్లు మొదలుకొని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమన్వయం చేసుకొని మండల కన్వీనర్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ ఆరు నెలల్లో వైసిపి ప్రభుత్వం ఏ ఇంటికైతే లబ్ధి చేకూర్చిందో ఆ వివరాలన్నీ ఆ కుటుంబ పెద్దలకు తెలియజేయాలని అన్నారు. చంద్రబాబు పాలన, జగన్ పాలన ఎలా ఉందో స్పష్టంగా తెలుసుకొని కుటుంబ యజమాని ద్వారా బుక్లెట్‌లో ముద్ర వేయించుకోవాలని తెలిపారు. సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, సర్పంచులు నీలకంఠ, ప్రేమ్ కుమార్, సావిత్రి, రోహిణి, ఎంపిటిసిలు సుంకన్న, భీమ లింగ, ధర్మేంద్ర, వైసిపి ఆలూరు కన్వీనర్ వీరేష్, నాయకులు రామ్‌భీం నాయుడు, సొసైటీ మాజీ ఛైర్మన్ నిరంజన్ ప్రసాద్, విక్రాంత్ రెడ్డి, భీమిరెడ్డి, కో కన్వీనర్ హనుమన్న, ధనుంజయ, గోవిందు, పరమేష్, శ్రీధర్, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న, సతీష్, షేకన్న, బాలు, గిరి పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే పేదల అభివృద్ధి

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - నందవరం


సంక్షేమ పథకాలపై వివరిస్తున్న జగన్మోహన్ రెడ్డి

రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి వచ్చాక నాలుగున్నరేళ్ల పాటు పేదల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి సంక్షేమ ఫలాలు అందించారని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నందవరం సచివాలయం-1 పరిధిలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్‌కు ధీటుగా తీర్చిదిద్దారని తెలిపారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వైసిపి మండల అధ్యక్షులు జె.శివారెడ్డి గౌడ్, సర్పంచి తోట సావిత్రి, ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి, జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, ఎంపిడిఒ దశరథ రామయ్య, ఇఒఆర్‌డి ఈశ్వరయ్య స్వామి, ఎంఇఒ సుదర్శన్ రెడ్డి, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- వైసిపి నాయకులు జయమనోజ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని


జయమనోజ్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైసిపి నాయకులు జయమనోజ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 40వ నిజాముద్దీన్ కాలనీలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. జయ మనోజ్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు హాజరయ్యారు. వార్డు కౌన్సిలర్ ఫయాజ్‌తో కలిసి ప్రతి గడపకూ వెళ్లి వార్డుల్లో మురుగు కాలువలు, తాగునీటి వసతి, వీధి దీపాలు తదితర సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, 50 శాతం మహిళలకు రిజర్వేషన్లు, నామినేటెడ్ పదవులు ఇస్తూ అవినీతి రహిత పాలన అందిస్తూ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, సన్నీ, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, కౌన్సిలర్లు సురేష్, రామకృష్ణ, ఇక్బాల్, చలపతి, చిన్న, రాజేశ్వర్ రెడ్డి, సందీప్, రామలింగేశ్వర్, భాస్కర్, చంద్ర, రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు తిమ్మక్క, నాయకులు ఏసోబు, మల్లి, అంజి, బాలు, పంపా రెడ్డి, రమేష్ ఉన్నారు.

ఉపాధి పరిరక్షణకు 11న దేశవ్యాప్త ఉద్యమం

- ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంచాలి
- వ్యకాస జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరశేఖర్, నారాయణ

ప్రజాశక్తి - దేవనకొండ

దేశవ్యాప్తంగా ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ఈనెల 11న చేపట్టే ఉద్యమాన్ని జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ కోరారు. ప్రభుత్వ మిగులు భూములను అర్హులైన భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిఎల్‌ఆర్‌సి భవనంలో వీరశేఖర అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని తెలిపారు. ఉపాధి పరిరక్షణకు జరిగే ఉద్యమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసిన పంటలు దెబ్బతిని నష్టపోయారని, రైతు సమస్యలపై ఉద్యమించాలని తెలిపారు. మండలాల్లో నెలకొన్న కరువు పరిస్థితులను అంచనా వేసి, రైతులను కలుపుకుని తహశీల్దార్ కార్యాలయాల ముందు ఆందోళనలు ఉధృతం చేయాలని సూచించారు. రైతులను ఆదుకోవాలని, కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు పరిహారం ఇవ్వాలని ఈనెల 21న కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, బాలకృష్ణ, తిక్కన్న, వెంకట్రాముడు, సురేంద్ర, శ్రీరాములు, దస్తగిరి, నాయకులు యూసుఫ్, రంగరాజు, మహబూబ్ బాషా, అశోక్, రామాంజనేయులు, గోపాల్, జగదీష్, రామాంజనేయులు, సీమోను, శ్రీనివాసులు, నరసన్న, భుజులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ

మార్పులను గమనించాలి

- డిపిడి శ్రీలత, ఎడిఎ సునీత

ప్రజాశక్తి - చిప్పగిరి

వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులను గమనించాలని అధికారులు రైతులకు సూచించారు. శుక్రవారం చిప్పగిరి వ్యవసాయ కార్యాలయంలో ఎఒ జయలక్ష్మి ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, సంకల్ప సప్త హై కార్యక్రమంలో భాగంగా రైతు మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఒ సివి.కొండయ్య హాజరయ్యారు. పొలం బడిలో భాగంగా నవధాన్యాలు, రకరకాల కూరగాయలు, యంత్ర పరికరాలు ఒక క్రమ పద్ధతిలో ప్రదర్శించారు. ఎంసిఆర్‌పి పద్మ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం, పైర్లకు కొట్టే నీళ్ల మందులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆత్మ డిపిడి శ్రీలత, ఆలూరు ఎడిఎ సునీత, ఎఒ జయలక్ష్మి మాట్లాడారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించడానికి ఎన్నో కొత్త, కొత్త మార్పులు, నూతన విత్తన వంగడాలు వస్తున్నాయని తెలిపారు. ఈ మార్పులకు తగ్గట్లుగా ప్రతి రైతూ కొత్త పద్ధతులు అవలంబించాలని సూచించారు. ఆత్మ ఎఒ మధుమతి, డిఆర్‌సిఎం ఇఒ శశిధర్ రెడ్డి, ఎఇఒ రమాదేవి, ఎంపిఇఒలు రాకేష్, సుబ్బరాయుడు, వంశీ, రిలయన్స్ సిఆర్‌పి తులసి రామ్, రంగయ్య, లక్ష్మి, వెటర్నరీ డాక్టర్లు ప్రసన్న బాయ్, మహేష్ పాల్గొన్నారు.


నూతన పద్ధతులపై వివరిస్తున్న ఎఒ జయలక్ష్మి

హనుమాపురంలో కార్డెన్ సెర్చ్

పెద్దకడబూరు : ఎస్పీ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామమైన హనుమాపురంలో శుక్రవారం ఎమ్మిగనూరు డిఎస్పీ సీతా రామయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ముగ్గురు సిఐలు, ఆరుగురు ఎస్ఐలు, 50 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఒక వ్యక్తి నుంచి 10 లీటర్ల సారా, ఎలాంటి పత్రాలూ లేని 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యాత్మక వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.


కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండాలి

- ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం


కౌతాళంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎర్రకోట

ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో 'జగనన్న ఆరోగ్య సురక్ష'కు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని హాల్వి గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు అనారోగ్యానికి గురై అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని గ్రహించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు 'సురక్ష' అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం 'గడపగడపకు మన ప్రభుత్వం'లో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో, ఇంకా ఎవరైనా అరులైన వారు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నీటి సమస్య, రోడ్లు, జగనన్న గృహాలు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో డ్రెయినేజీ సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, ఎంపిపి అమ్రేష్, జడ్‌పిటిసి రాధా ప్రియదర్శిని, కో ఆప్షన్ సభ్యులు మాబుసాబ్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, ఏకంరెడ్డి, అనిల్, మద్రి గౌడ్, హాల్వి చెన్నప్ప, బసవ ప్రభు, సర్పంచి క్రాంతి, నాయకులు సిద్ధన్న గౌడ్, దర్గా సాధిక్, ఎంపిడిఒ సుబ్బరాజు, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్ : ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 'ఫ్యామిలీ డాక్టర్' పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. మండలంలోని కోటేకల్ గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒకప్పుడు డబ్బున్న వారికి, పెత్తందారులకు మాత్రమే ఫ్యామిలీ డాక్టర్ ఉండేవారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చాక ప్రతి పేదోడికి ఫ్యామిలీ డాక్టర్ ఉండాలని ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించారని చెప్పారు. సర్పంచి జాలవాడి లక్ష్మి, జాలవాడి లక్ష్మన్న, శ్రీను, తిక్కన్న, తాయన్న, వై.వెంకటేష్ పాల్గొన్నారు. **ఆస్పరి** మండలం శంకర బండ గ్రామంలో 'జగనన్న సురక్ష' సర్పంచి విజయమ్మ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సురక్ష శిబిరాన్ని డిఎంహెచ్ఒ రామగిడ్డయ్య సందర్శించారు. వైసిపి మండల కోకన్వీనర్ పురుషోత్తమ రెడ్డి, వైసిపి మండల మాజీ కన్వీనర్ రామాంజినేయులు మాట్లాడుతూ... డాక్టరు దుర్గాబాయి పరీక్షించి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. సైకాలజిస్ట్ గీతావాణి, డాక్టర్ బాలకృష్ణారెడ్డి, సైకాలజిస్ట్ కల్పన, బాల సిద్ధార్థ, పంచాయతీ కార్యదర్శి వీరేష్, విఆర్ఒ వాణిశ్రీ, ఎఎన్ఎంలు సంధ్యారాణి, వరాల లక్ష్మీ, రాధా, పద్మ పాల్గొన్నారు.



ఆస్పరిలో శిబిరాన్ని సందర్శిస్తున్న డిఎంహెచ్ఒ రామగిడ్డయ్య


ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న సిబ్బంది

జిల్లాస్థాయి జట్టుకు మిల్టన్ విద్యార్థి

ప్రజాశక్తి - ఆదోని

గత నెలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 విభాగంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో మిల్టన్ స్కూల్ విద్యార్థి కె.మధు ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి జట్టుకు ఎంపికయ్యారని కరస్పాండెంట్ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఆదోనిలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ఆదోనికి చెందిన అంజలి శర్వాణి ఇండియన్ ఉమెన్స్ క్రికెట్ క్రీడాకారిణిగా ఎదగడం ఆదోనికి గర్వకారణమని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజ్ మాట్లాడుతూ... నేటి యువత ఇంట్లోనే ఉంటూ సెల్ ఫోన్లలో వీడియో గేమ్స్ విడిచిపెట్టి, చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే జీవితంలో స్థిరపడతారని తెలిపారు. జిల్లాస్థాయి వాలీబాల్ జట్టు నుంచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఎంపికైన మధును, తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశులును అభినందించారు.

సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని వెముగోడు గ్రామంలో సబ్సిడీ శనగ విత్తనాలను ఎమ్మిగనూరు ఎడిఎ మహ్మద్ ఖాద్రీ, గోనెగండ్ల ఎఒ హేమలత ఆధ్వర్యంలో వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలానికి 485 క్వింటాళ్ల శనగ విత్తనాలు వచ్చాయని తెలిపారు. శనగలు క్వింటాకు పూర్తి ధర రూ.8100 కాగా సబ్సిడీ రూ.3240 పోను కేవలం రూ.4860లను రైతులు కట్టాల్సి ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. విత్తనాలు కావాల్సిన వారు సమీపంలోని రైతు భరోసా కేంద్రాల్లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇన్‌పుట్ సబ్సిడీ 2020లో ప్రవేశపెట్టారని, రైతులకు ఎంతో సహాయకారిగా గత మూడేళ్లుగా ఈ పథకం కొనసాగుతోందని తెలిపారు. వైసిపి మండల యువజన నాయకులు టి.బందే నవాజ్, వెముగోడు నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన వాహన వేలం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు శుక్రవారం డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. మొత్తం 55 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, ఒక కారుకు వేలం పాట నిర్వహించారు. 44 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, ఒక కారుకు మాత్రమే వేలంపాటలో కొనుగోలు చేశారు. వేలం ద్వారా వచ్చిన రూ.4,90,994లను ప్రభుత్వానికి జమ చేస్తున్నట్లు డిఎస్పీ సీతారామయ్య తెలిపారు. మిగిలిన ద్విచక్ర వాహనాలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరోసారి బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు. టౌన్ సిఐ మధుసూదన్ రావు, రూరల్ సిఐ మోహన్ రెడ్డి, సెబ్ సిఐ జయరామ్ నాయుడు, మంత్రాలయం ఎస్ఐలు పాల్గొన్నారు.


వాహనాల వేలం నిర్వహిస్తున్న పోలీసులు


సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

ఉపాధి హామీ చట్టం సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-ఆలూరు

ఉపాధి హామీ చట్టం కింద ఆలూరు మండలంలో చేపట్టిన పనులపై శుక్రవారం సామాజిక తనిఖీ చేపట్టారు. శుక్రవారం ఆలూరు సిఎల్‌ఆర్‌సిలో పీడీ అమర్‌నాథ్ రెడ్డి, ఏపీడీ సలీంబాష, జిల్లా విజిలెన్స్ అధికారి లోకేష్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 2022 మార్చి నుంచి ఎప్రిల్ 2023 వరకు జరిగిన పనులకు సంబంధించి తనిఖీ చేపట్టారు. 997 పనులు చేపట్టగా అందులో ఉపాధి రూ.7 కోట్లు, పిఆర్ రూ.1.80 కోట్లు ఖర్చు చేశారు. తనిఖీలో రికవరీ రూ.48 వేలు, పెనాల్టీ రూ.82 వేలు వేసినట్లు అధికారులు తెలిపారు. ఆలూరు ఏపీడీ పక్కీరప్ప, ఏపీఓ హేమసుందర్ పాల్గొన్నారు.

గుండెపోటుతో మౌలానా మృతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



మౌలానా మానియర్ అబ్దుల్ షుకుర్ ఉమ్రీ (55) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఎమ్మిగనూరు జమాతే అహలేహదీస్ అమీర్‌గా కొనసాగుతున్న మౌలానా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. మసీదులో నమాజ్ సమయాల్లో ముస్లిం యువతకు ఎన్నో మంచి వ్యాఖ్యలు బోధించేవారు. ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా ఉండే షుకుర్ మౌలానా మృతితో బంధువులు, మిత్రులు, పట్టణ ముస్లింలు శోకసంద్రంలో మునిగిపోయారు.

అక్రమ అరెస్టులతో టిడిపిని అడ్డుకోలేరు

- మాజీ ఎమ్మెల్యే బీవీ - కురువ సంఘం మద్దతు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో పార్టీని అడ్డుకోలేరని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో 24వ రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. నియోజకవర్గంలోని కురువ కమ్యూనిటీ సోదరులు తమ మద్దతు ప్రకటించారు. 'మేము సైతం బాబు కోసం' అంటూ గురవయ్య నృత్యాలతో చంద్రబాబు నాయుడుకు మద్దతు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జడ్‌పి మాజీ ఛైర్మన్ బత్తిన వెంకటరాముడు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. **ఆదోని** ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద 'బాబు కోసం మేము సైతం' అంటూ టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో రోడ్డుపై బోటులో వలలతో చేపలు పడుతూ జాలర్లు నిరసన చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, నాయకులు రామస్వామి, లక్ష్మీనారాయణ, శివప్ప, మాజీ కౌన్సిలర్లు బాలాజీ, నరసింహులు, బ్రహ్మ, వీరేష్, మల్లికార్జున, రంగన్న, జగదీష్, కృష్ణారెడ్డి, లింగన్న గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఆదోనిలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. దీక్షల్లో బెస్త/గంగపుత్ర సోదరులు మహానంది, రఘు, బెస్త జయసూర్య, హనవాల్ తిమ్మప్ప, బసవరాజు, బెస్త నాగేంద్ర, ఉమేష్, పేసలబండ రవి, కల్లుబావి మల్లికార్జున, వీరేష్, హనవాల్ వీరేష్, నరేష్, లక్ష్మన్న, రామాంజినేయులు కూర్చున్నారు. బెస్త నాయకులు శేషన్న పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలం మండిగిరి ప్రాంతంలో సంతకాల సేకరణ చేపడుతూ పోస్టుకార్డుల ఉద్యమ చేపట్టారు. టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మాజీ ఎంపిపి మురళీ, సాధిక్ వలీ, టిడిపి బీసీ సెల్ మాజీ కార్యదర్శి గోపాల్, బాబురావు, నాగేంద్ర, సురేష్, రవి, శివకృష్ణ, పరమేష్, వెంకోబ, బాలాజీ, నాగిరెడ్డి, ఈరన్న, భాస్కర్, రాజు, రాము, పెద్ద జమ్మన్న, నరసింహులు, వీరుపన్న, భరత్ కుమార్, వీరేష్ పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న రవిచంద్ర యాదవ్


ఆదోనిలో నిరసన చేపడుతున్న మీనాక్షి నాయుడు



సంతకాల సేకరణ చేపడుతున్న గుడిసె కృష్ణమ్మ

రాక్షస జగన్ పరిపాలనను తరిమికొడదాం

- మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

ప్రజాశక్తి - మంత్రాలయం

రాక్షస జగన్ పరిపాలనను రాష్ట్రం నుంచి తరిమికొడదామని రాయలసీమ ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తెలిపారు. శుక్రవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి అధ్యక్షతన 27వ రోజు దీక్షలు చేపట్టారు. నియోజకవర్గంలోని వీరశైవ లింగాయత్‌లు, రెడ్డి కులానికి చెందిన నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూపించేందుకు చర్చకు సిద్ధమని తెలిపారు. ప్రజల్లో టిడిపిపై ఆదరణ చూడలేక చంద్రబాబును అక్రమ అరెస్టు చేశారని విమర్శించారు. దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపి అభినందించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, నాయకులు చెన్నబసప్ప ధని, అడివప్ప గౌడ్, ఎల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, చావిడి వెంకటేష్, మీడియా ఇన్‌ఛార్జీ విజయరామిరెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, పవన్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మారెప్ప, జ్ఞానేష్, నాగేష్, యోబు, అబ్దుల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలి..!

- కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రధాని మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు డేగులపాడు మంజునాథ్ ఆధ్వర్యంలో చిప్పగిరి అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీని రావణాసురునిగా చిత్రీకరించి బిజెపి అధికారిక వెబ్‌సైట్‌లో పెట్టిన అభ్యంతికర గోడపత్రికను తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు కరెంటు గోవిందు, యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, మైనారిటీ నాయకులు జిలాన్ బాష, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఖాజీపురం రాంబాబు, అమరేష్, ప్రభు, నాగేంద్ర, శివ, మూర్తి, పాపన్న, వీరాంజినేయులు పాల్గొన్నారు.

ముగిసిన ఎద్దుల బల ప్రదర్శన పోటీలు

- పాలపళ్ల విజేతలు గుంటూరు జిపి.చౌదరి, లక్ష్మీ చౌదరి వృషభాలు
- సీనియర్ ఎద్దుల విజేతలు ప్రకాశం జిల్లా వృషభాలు

ప్రజాశక్తి - గోనెగండ్ల


బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

గోనెగండ్లలో శ్రీచింతల ముని నల్లారెడ్డి స్వామి దశమి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఎద్దుల బల ప్రదర్శన పోటీలు ముగిశాయి. గోనెగండ్ల ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి సహకారంతో రెండు రోజులపాటు నిర్వహించిన ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు బల ప్రదర్శన పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీల్లో మొదటి రోజు పాలపళ్ల విభాగంలో వివిధ జిల్లాల నుంచి 25 జతల ఎద్దులు పాల్గొన్నాయి. మొదటి బహుమతిని గుంటూరు జిల్లాకు చెందిన జిపి.చౌదరి లక్ష్మీ చౌదరి ఎద్దులు రూ.40 వేలు గెలుపొందాయి. రెండో బహుమతి రూ.30 వేలను బాపట్ల జిల్లా వేటపాలెం ఆతోట శిరీష చౌదరి శివ కృష్ణ చౌదరి ఆర్‌కె బుల్స్, మూడో బహుమతి రూ.20 వేలను నంద్యాల జిల్లా గంపరమానుదిన్నె రాంభూపాల్ రెడ్డి ఎద్దులు, నాలుగో బహుమతి రూ.10 వేలను నంద్యాల జిల్లా పల్లె ఈరన్న మూసాని చంద్రశేఖర్ రెడ్డి ఎద్దులు, ఐదో బహుమతి రూ.5 వేలను కర్నూలు జిల్లా పంచలింగాల సుంకన్న బైరపోగు బుల్స్ గెలుపొందాయి. సీనియర్ ఎద్దుల విభాగంలో మొదటి బహుమతి రూ.50 వేలను ప్రకాశం జిల్లా గంగన్న పాలెం యుఎస్‌ఆర్ బుల్స్, రెండో బహుమతి రూ.40 వేలను నంద్యాల జిల్లా ఎస్.కొత్తూరు బీరం బుల్స్, మూడో బహుమతి రూ.30 వేలను ప్రకాశం జిల్లా ఖాజీపురం హోసూరారెడ్డి, నాలుగో బహుమతి రూ.20 వేలను నంద్యాల జిల్లా గంపరమానుదిన్నె రాంభూపాల్ రెడ్డి, ఐదో బహుమతి రూ.10 వేలను గుంటూరు జిల్లా పత్తిపాడు అంజయ్య చౌదరి ఎద్దులు గెలుపొందాయి. మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ మన్సూర్, సింగిల్‌విండో ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, పోటీల కన్వీనర్లు గాజుల కుమారస్వామి, అమరేశ్వరప్ప, రూ.50 వేల బహుమతి దాత ఈదుల దేవరబండ సుభాన్, యాంకర్లు వేమారెడ్డి, శ్రీను, మిమిక్రీ ఉస్మాన్, గోనెగండ్ల ట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలపై పోరాటం : కెవిపిఎస్

ప్రజాశక్తి - కౌతాళం


కెవిపిఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

అంటరానితనంపై ప్రతి ఘటన పోరాటాలు, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని బంటకుంట, గుడికంబాలి గ్రామాల్లో కెవిపిఎస్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా జెండాలను కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి హెచ్.చిన్నమారయ్య ఆవిష్కరించారు. బంటకుంటలో సులేకేరి ఈరన్న, గుడి కంబాలిలో మల్లికార్జున అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిన్న మారయ్య, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం మండల కార్యదర్శి వీరేష్, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు సులేకేరి వీరేష్, గుడికంబాలి ఎంపిటిసి హనుమయ్య మాట్లాడారు. తాము చేపట్టనున్న మరో సామాజిక ఉద్యమానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. కెవిపిఎస్ నాయకులు ఎం.బసవ, నాగేంద్ర, వసంత్, కిష్టప్ప, ఈరన్న, వీరస్వామి, మరో 30 మంది పాల్గొన్నారు.





పెద్దపులి పాదముద్రలు

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించేందుకు పోలీసు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్ట పటిష్ట అమలుపై జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 3 నెలల్లో ఎస్‌సి, ఎస్టీలకు సంబంధించి నమోదైన 32 కేసులు దీర్ఘకాలం పెండింగ్లో ఉండకుండా వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది జులై నుండి సెప్టెంబర్ వరకు నమోదైన 21 కేసులకు సంబంధించి 33 మంది బాధితులకు 24 లక్షల 6 వేల రూపాయలు పరిహారం చెల్లించామన్నారు. ఛార్జ్ షీట్ అయిన వాటికి సంబంధించి 30 లక్షల 50 వేల రూపాయలు చెల్లించామన్నారు. ఛార్జ్ షీట్ అయ్యేంతవరకు పరిహారం పెండింగ్ పెట్టకుండా ఏ స్థాయిలో క్లియర్ అయితే ఆ స్థాయిలో పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓ పుల్లయ్యను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా 30వ తేదీ పౌర హక్కుల దినోత్సవం అన్ని మండలాల్లో నిర్వహించేందుకు తాసిల్దార్లు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని డిఆర్‌ఒను ఆదేశించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ మాట్లాడుతూ జూపాడుబంగ్లా, పగిడ్యాల మండలాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలకు భూములు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్‌డిఒకు సూచించారు. ఏఎస్పీ వెంకటరాముడు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి ఆళ్లగడ్డలో 4, ఆత్మకూరులో 9, డోన్‌లో 10, నంద్యాలలో 6, ఎస్సీ, ఎస్టీ సెల్‌కు సంబంధించిన 3 కేసుల వివరాలు అడిగి తెలుసుకొని క్లియర్ చేయాలని వివరించారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జీవన్ రాజు, రమేష్, చిటికల సలోమి, దిలీప్ రాజు, అశోక్ నాయక్, మమత, శ్రీనివాసులు సూచించిన అంశాలన్నిటిపై నివేదికలు తెప్పించుకొని సత్వరమే పరిష్కరించి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ పుల్లయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ అధికారిక సభ్యులు, నంద్యాల, డోన్, ఆత్మకూరు డివిజన్ల డిఎస్పీలు, ఆర్డీఓలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపులి సంచారం

- భయాందోళనలో గొర్రెల కాపరులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లి మండలంలోని చిన్నగుండం నీటిమడుగు వద్ద పెద్దపులి సంచారం శుక్రవారం గొర్రెల కాపరుల కంట పడింది. వివరాలు.. కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం, జానాల గూడెం గ్రామాలకు రెండు కిలోమీటర్ల దూరంలో మల్లయ్య సెల ప్రాంతంలో ఉన్న చిన్నగుండం నీటి మడుగులో పెద్దపులి నీళ్లు తాగుతుండడాన్ని గొర్రెల కాపరులైన తిక్క స్వామి, ప్రదీప్, నరసింహ, పెద్ద మద్దిలేటి గమనించారు. వెంటనే గొర్రెల కాపరులు పెద్దగా కేకలు వేయడంతో పెద్దపులి అడవిలోకి పోయింది. పెద్దపులి అడవిలోకి వెళ్లి పోవడంతో గొర్రెల కాపరులు ఊపిరి పీల్చుకున్నారు. ఏదేమైనప్పటికీ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దపులి పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లోకి రాకుండా పలు చర్యలు తీసుకుంటామని సంబంధిత ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా

- రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రైతుల సంక్షేమమే వైసిపి ప్రభుత్వం ధ్యేయమని, రైతు పక్షపాతి అని మరోసారి నిరూపించిందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో రబీ సీజన్లో రైతులకు 40 శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షాన నిలిచి రైతన్నలకు మంచి చేసే ప్రభుత్వం వైసిపి అన్నారు. రబీ సీజన్లో పంటల సాగు చేసేందుకు 40 శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది 25 శాతం సబ్సిడీ నుండి ఈ ఏడాది 15 శాతం సబ్సిడీ పెంచుతూ 40 శాతంపై అందిస్తున్నామని చెప్పారు. తాము అమలు చేస్తున్న పథకాలను టిడిపి వారు కాపీ కొట్టారన్నారు. మిర్చీ రైతులకు భరోసా కల్పిస్తూ సిఎం జగన్మోహన్ రెడ్డి మిర్చీ యార్డును నంద్యాలలో ఏర్పాటు చేశారని, నేడు విజయవంతంగా ముందుకు సాగుతుందని తెలిపారు. మిర్చీ రైతులు గుంటూరుకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రైతుల కోసం మరో ముందడుగు వేస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి మిల్లెట్స్ సెకండరీ యూనిట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. నంద్యాల మండలం రాయమాల్పురంలో మిల్లెట్స్ సెకండరీ ప్లాంట్ ఏర్పాటుకు తాజాగా భూమి పూజ చేసినట్లు చెప్పారు. హార్టికల్చర్ రైతన్నలకు వ్యవసాయ ఉత్పత్తులను నిలువ చేసుకునేందుకు తొమ్మిది గోడౌన్లను నిర్మించేందుకు పనులను చేపట్టామని, వాటిని త్వరలో పూర్తి చేసి రైతన్నలకు అంకితం చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వ్యవసాయ శాఖ అధికారులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు

హక్కుల కోసం పోరాడాలి

- 21న ప్రజారక్షణ భేరి బస్సుజాతా

- జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ప్రజాస్వామ్య హక్కుల, ప్రజారక్షణకు మరో చారిత్మాత్మక పోరాటం నిర్వహించాల్సిన సమయం వచ్చిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో 4 మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఎం నాయకులు పి ఫకీర్ సాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులు హరించవేయబడుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంఘాలపై దాడులు, నిర్బంధాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల హక్కులపై దాడికి ఢిల్లీలో ఆప్ ప్రభుత్వంపై కేంద్రము పెత్తనమే నిదర్శనం అన్నారు. ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేయడం ఈడి, సిబిఐ, ఐటి దాడుల ద్వారా విపక్ష నేతలను భయపెట్టడం ద్వారా ఆయా రాష్ట్రాల్లో విస్తరణకు బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. పదేళ్ల క్రితం పార్లమెంటుకు వచ్చిన మహిళా బిల్లును సమర్ధించని బిజెపి ఇప్పుడు దానిని ఆమోదించి తన గొప్పగా చెప్పుకునే లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. మోడీ వత్తాసు తోనే జగన్మోహన్ రెడ్డి ప్రజలపై బారాలు మోపుతూ అడ్డగోలు పాలన సాగిస్తున్నాడని వారు విమర్శించారు. మోడీని ఓడిస్తేనే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన అంతమవుతుందని, తెలుగుదేశం పార్టీ గుర్తించాల న్నారు. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను బిజెపి మింగేస్తుందన్నారు.

నవంబర్ 7న బహిరంగ సభకు జన సమీకరణ చేయాలని, ఈ నెల 21న ఆదోనిలో ప్రజారక్షణ బేరి బస్సు యాత్ర ప్రారంభమై నియోజకవర్గాలలో జాత నిర్వహిస్తూ 22న నందికొట్కూరు పట్టణానికి బస్సు యాత్ర చేరుకుం టుందని, జాతాను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే భాస్కర్ రెడ్డి, బెస్తరాజు, టి గోపాలకృష్ణ, ఆంజనేయులు, నాగన్న, సంపంగి వెంకటేశ్వర్లు, ఆర్ జయ, టి ఓబులేసు, శ్రీనివాసులు, ఎం కర్ణ, ఏసన్న, నరసింహులు, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వరరావు

ఫిర్యాదులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

- స్పందన కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల ఎంపీ, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండల స్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉయ్యాలవాడ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్‌ఒ పుల్లయ్య ఇతర జిల్లా అధికారులు ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్రనాథ్ రెడ్డి, జలవనరుల శాఖ చైర్మన్ కర్రా గిరిజా హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ మేరకు స్వీకరించిన విజ్ఞప్తులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయం చేసుకుని బియాండ్ ఎస్ఎల్ఎలోగా సమస్యలను పరిష్కరించాలన్నారు. మండల స్థాయి స్పందనకు 63 దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటినీ క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకొని మరీ పరిష్కరిస్తున్నారన్నారు. సమస్యలు ఉన్న ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తుడుములదిన్నె రజకులు గ్రామంలో బట్టలు ఉతకడానికి దోబి ఘాట్, బట్టలు అరబెట్టడానికి ఖాళీ స్థలం కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తును సమర్పించుకున్నారు.



ఆదర్శ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా విడుదల


ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : జోన్-4 పరిధిలోని ఆదర్శ పాఠశాలల్లో పని చేస్తున్న టిజిటిలకు పిజిటిలుగా (152) ప్రమోషన్లు ఇచ్చేందుకు ప్రాథమిక సీనియారిటీ జాబితాను సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారులకు విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె. సుధాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాథమిక జాబితాపై ఈ నెల 7వ తేదీ లోపు అభ్యంతరాలు నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారికి ఇమెయిల్ ఐడి ద్వారా లేదా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య, కడప వారికి Email ID: rjdsekadapa @apschooledu.in ద్వారా సమర్పించాలని తెలిపారు. వీటిని ఈ నెల 10లోపు పరిష్కరించి 11న తుది సీనియారిటీ జాబితాను రూపొందిస్తారని, 12న సర్వీసు రిజిస్టర్ డాక్యుమెంట్లు పరిశీలన, 13న పోస్టింగ్ ఆర్డర్లు అందజేస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి వెబ్ సైట్‌ను సందర్శించాలని పేర్కొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - మహానంది : క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన తుడిమెళ్ళ పెద్ద హసన్ కుమారుడు మహబూబ్ బాషాకు వైసిపి నాయకులు గజ్జ పెద్దపక్కీరయ్య రూ. 10 వేలు ఆర్థికసాయం శుక్రవరం అందజేశారు. అలాగే 100 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఎప్పుడు ఎటువంటి సహాయం కావాలన్నా తనను సంప్రదిసే ఆదుకుంటా మని భరోసా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహబూబ్ బాషాకు దాతల సహకారం ఎంతో అవసరమని, దాతలు ముందుకు వచ్చి తమవంతు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని కోరారు. కరీం బాషా, మదర్సా, బడే బాషా, రోసన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎంపిపి

ప్రజాశక్తి - అవుకు : రాష్ట్రంలో విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎంపిపి చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అవుకు పట్టణంలోని మోడల్ పాఠశాలలో ఏటీఎల్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు అక్కడ ఏర్పాటు చేసిన రోబోటిక్ స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. స్టాల్స్‌లో ఏర్పాటుచేసిన రోబోటిక్ గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకుని వారిని అభినందించారు. ఏటీఎల్ ల్యాబ్‌ను మండలంలోని ఏ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులైనా ఉపయోగించుకోవచ్చునని మోడల్ స్కూల్



రోబోటిక్స్ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న ఎంపిపి

భూ పంపిణీ చేసి తీరుతాం : ఎమ్మెల్యే

- అభివృద్ధే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం : జెడ్పి చైర్మన్

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండలంలో నిరుపేదలకు భూ పంపిణీ చేసి తీరుతామని బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం కొలిమిగుండ్లలోని సాయి సదన్ కళ్యాణ మండపంలో 'ఏపికి జగన్ ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సర కాలంలో ఏ ఏ సంక్షేమ పథకాలు ప్రజలు లబ్ధి పొందారో మండల వైఎస్సార్ పార్టీ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథలు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కొలిమిగుండ్ల మండలంలో 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు భూ పంపిణీ చేస్తుంటే కోర్టుకు వెళ్లి అడ్డుపడడం బీసీ జనార్దన్ రెడ్డికే చెల్లిందని చెప్పారు. బనగానపల్లె పట్టణంలో 3 వేల మందికి ఇంటి స్థలాలు రాకుండా కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని తెలిపారు. కొలిమిగుండ్ల మండలంలో నాపరాతి పరిశ్రమ మీద వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని, వారికి ఫ్లోరైడ్ సమస్య లేకుండా రూ.70 కోట్లతో జల జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటింటికి మంచినీరు అందిస్తామన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, మండల గ్రామ సచివాలయం కన్వీనర్ మొలక రాజారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, మండల నాయకులు సత్తిగారి రామిరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, పేరం కిషోర్ రెడ్డి, నందిపాడు గ్రామ సర్పంచ్ గురివి రెడ్డి, మల్లేశ్వరరెడ్డి, ఇటిక్యాల శేఖర్ రెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, కొప్పుల నారాయణ రెడ్డి, బీగాల వెంకట సుబ్బయ్య, కొలిమిగుండ్ల సర్పంచ్ శివ రాముడు, బోయ నరసింహులు, గోర్విమానుపల్లె జగన్, అమర్నాథ్, కల్వటాల తిమ్మారెడ్డి, నాయకులు, సచివాలయ కన్వీనర్‌లు, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ఇళ్ల స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు



ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని కుందూ బ్రిడ్జి సమీపంలో బొగ్గులైన్ ప్రాంత వాసులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ స్థలాలలో నివాసయోగ్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బొగ్గులైన్ వాసులకు శాశ్వత నివాసాలను కల్పించేందుకు కుందూ ప్రాంతంలో ఇళ్ల స్థలాలను కేటాయించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో బొగ్గులైన్ వాసులకు ఇళ్ల స్థలాల పట్టాలను ఇదివరకే పంపిణీ చేశామన్నారు. కేటాయించిన ఇళ్ల స్థలాల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. వేగవంతంగా ఇళ్ల స్థలాల వద్ద పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్వరలో బొగ్గులైన్ వాసుల సొంతింటి కల నెరవేరబోతుందన్నారు. బొగ్గులైన్ వాసులకు ఇళ్ల స్థలాలను చూపించి వారికి హౌసింగ్ లోన్ మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిపక్ష నాయకులు రాజకీయ లబ్ధి కోసం అనేక పాట్లు పడుతున్నారని, వారి నాటకాలు చెల్లవన్నారు. ఇక్కడ ఎటువంటి రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, వైసిపి నాయకులు దేశం సుధాకర్రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ లీగ్ విజేతగా 'మోహన్‌బాబు యూనివర్సిటీ'

- రన్నరప్‌గా ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాల జట్టు

ప్రజాశక్తి - పాణ్యం : ఆర్‌జిఎం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఫుట్ బాల్ లీగ్ పోటీలో విజేతగా మోహన్ బాబు యూనివర్సిటీ జట్టు, రన్నరప్‌గా ఆర్‌జిఎం జట్లు నిలిచాయి. ఎంతో ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో మోహన్ బాబు యూనివర్సిటీ జట్టు 2-1 తేడాతో ఆర్‌జిఎం జట్టుపై గెలుపొందింది. శుక్రవారం ఆర్‌జిఎం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్టూడెంట్ అఫైర్స్ డీన్ డా పి.రామిరెడ్డి మాట్లాడుతూ ఫుట్‌బాల్ లీగ్‌లో క్రీడా స్ఫూర్తి విజేతగా నిలిచిందన్నారు. పాల్గొన్న 8 కళాశాలల జట్లను, టోర్నీని విజయవంతం చేసిన కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌ను ఆయన అభినందించారు. అనంతరం విన్నర్స్‌కు, రన్నర్స్‌కు కప్‌లను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటేష్, పీఈటీలు స్వాతి కుమారి, నాయక్, స్పోర్ట్స్ క్లబ్ స్టూడెంట్ కో ఆర్డినేటర్ మారుతి పాల్గొన్నారు.



నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

ప్రజా రవాణాపై సమస్యలు, ఫిర్యాదులకు నేడు నిర్వహించే డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ డిఎం తిరుపతయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కోవెలకుంట్ల డిపో పరిధిలో ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే సెల్ 9959225798 నెంబర్‌కు తెలియజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని డిపో పరిధిలోని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నంద్యాలలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణం ఆధునీకరణలో భాగంగా సంజీవనగర్ నుండి శ్రీనివాసనగర్ వరకు 40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను శుక్రవారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో నంద్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తామన్నారు. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత పట్టణం అభివద్ధి మరింత వేగవంతంగా చేపడుతున్నా మన్నారు. పట్టణంలో మీడియన్ ల్యాండ్ స్కేపింగ్ చేపడుతున్నామని తెలిపారు. గతంలో శ్రీనివాస సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. పట్టణ అభివద్ధిలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామని, టెస్టింగ్ చేపట్టి త్వరలో పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళ రెడ్డి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, నంద్యాల రెండవ క్లస్టర్ వైసిపి అధ్యక్షుడు పున్నా శేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సాగునీటిని వృధా చేయొద్దు : ఇఇ

ప్రజాశక్తి - రుద్రవరం

తెలుగు గంగ ప్రధాన కాలువ నుంచి రైతులకు సాగునీటిని వారబందీ పద్ధతితో విడుదల చేస్తున్నట్లు తెలుగు గంగ ఈఈ రాజశేఖర్ తెలిపారు. సాగునీటిని వృధా చేయరాదన్నారు. శుక్రవారం మండలంలోని తెలుగు గంగ ప్రధాన కాలువ 20వ ఉపకాల్వ దగ్గర నీటి ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు గంగ ఉన్నత అధికారులు వెలుగోడు బ్యాలెన్స్ రిజర్వాయర్ నుంచి ప్రస్తుతం 2500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారన్నారు. రుద్రవరం సమీపంలోని 20వ ఉపకాలవ దగ్గర 1100 క్యూసెక్కుల సామర్థ్యంతో నీటి ప్రవాహం ప్రవహిసుందన్నారు. వెలుగోడు బ్యాలెన్స్ రిజర్వాయర్‌లో 8.50 టిఎంసిల నీటి నిల్వలు ఉన్నాయన్నారు. రైతులకు వారా బందీ పద్ధతిలో మరో మూడు సార్లు నీటిని విడుదల చేస్తామన్నారు. రైతులు ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలన్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున సాగునీటిని వృధా చేయకుండా వాడుకోవాలన్నారు. ఆయన వెంట డిఇలు చంద్ర ఓబుల్ రెడ్డి, రవీంద్ర, వెంకటరామిరెడ్డి ఏఈలు రామ శేషు, చంద్రశేఖర్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్లు నజీర్ అహ్మద్ తదితరులు ఉన్నారు.



నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న తెలుగు గంగ అధికారులు

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి : ఎమ్మెల్యే


సంజామలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


మాట్లాడుతున్న జెడ్పిటిసి శ్రీరామరెడ్డి

ప్రజాశక్తి - సంజామల

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం సంజామలలో 'జగనే కావాలి-జగన్ రావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 32 సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తుందన్న విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో, ఎంతమంది లబ్ది పొందారనే విషయం తెలుసుకోవాలన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి 2024లో జరిగే ఎన్నికలలో వైసిపికి ఓటు వేసి మళ్లీ జగన్ ముఖ్యమంత్రి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మండలాధ్యక్షురాలు పోచారం రమాదేవి, జడ్పిటిసి మలికిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, చిన్నబాబు, పోచయ్య, వెంకట రామిరెడ్డి, ఆకుమాళ్ళ నాగేశ్వర్ రెడ్డి, రామిరెడ్డిపల్లి సర్పంచ్ సుందర్ రెడ్డి, ఎస్సీ బాబు, వసంతాపురం సత్యమయ్య, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్యాపిలి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని జడ్పీటీసీ శ్రీరామ రెడ్డి, ఇన్ఛార్జ్ డైరెక్టర్ పుల్లారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బోరా మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైసిపి కన్వీనర్ బోరా మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైసిపి కార్యాలయ ఆవరణలో వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందని వాటిని ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. మళ్లీ ఈ పథకాలు కొనసాగాలన్నా, మరిన్ని సంక్షేమ పథకాలు రావడానికి వైసిపికి రాబోయే ఎన్నికల్లో పట్టం కట్టలని ప్రజలను కోరాలని వాలంటీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్, రామకృష్ణ, బషీర్, ఇమాముద్దీన్ పాల్గొన్నారు. **చాగలమర్రి :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయాల కన్వీనర్లు, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు ప్రతి ఇంటికీ లబ్ది పొందిన విషయాన్ని గుర్తు చేసి వచ్చే 2024 ఎన్నికల్లో వైసిపి మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని జెసిఎస్ జిల్లా అధ్యక్షులు షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు సూచించారు. శుక్రవారం స్థానిక మహబూబ్ వలి కాలనీలోని వైసిపి కార్యాలయంలో 'ఆంధ్రప్రదేశ్కు జగనే కావాలి' కార్యక్రమంపై మండల సచివాలయ కన్వీనర్లు,వార్డు సభ్యులు, ఎంపిటిసిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు తిరుగులేని మెజార్టీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి, మండల ఉపాధ్యక్షుడు ముల్లాభాషా, మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ వెంకటరామిరెడ్డి, వార్డు సభ్యులు షేక్షావలి,బురానుద్దీన్ షరీఫ్, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, రమణారెడ్డి, కిరణ్,దివాలయ కన్వీనర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మీడియాపై దాడులు దారుణం

ప్రజాశక్తి - బనగానపల్లె

మీడియా జర్నలిస్టులపై దాడులు దారుణమని ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దయ్య యాదవ్ పేర్కొన్నారు. ఢిల్లీలో జర్నలిస్టులపై దాడులకు నిరసనగా శుక్రవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. తహశీల్దార్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం ఇచ్చారు. సీనియర్ జర్నలిస్టు వెంకటేశ్వర్లు, డివిజన్ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, డివిజన్ కార్యదర్శి షాషావలి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, మండల ఉపాధ్యక్షులు మధు, రఘురామిరెడ్డి, నాయకులు రాజేష్, సుబ్బయ్య, శ్రీకాంత్, బాలయ్య, వెంకటరాముడు, మనోహర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


తహసిల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టు యూనియన్ నాయకులు

8న జిల్లా స్థాయి జూనియర్ ఖోఖో జట్ల ఎంపిక

ప్రజాశక్తి - పగిడ్యాల

ఈ నెల 8వ తేదీన ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ ఖోఖో జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఖోఖో చైర్మన్ పుల్యాల నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ ఖోఖో జట్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనవచ్చునారు. 1 జనవరి 2006 సంవత్సరములు జన్మించినవారు, 18 సంవత్సరాలలోపు ఉన్న బాల బాలికలు పాల్గొనవచ్చున్నారు. వయస్సు ఎత్తు బరువు కలిపి 250 పాయింట్లు కలిగి ఉండాలన్నారు. ఇక్కడ ఎంపికైన జిల్లా స్థాయి జూనియర్ ఖోఖో జట్లు ఈనెల 20 నుంచి 22 వరకు చిత్తూరు జిల్లా యాద మర్రిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొం టారన్నారు. జిల్లా ఖోఖో చైర్మన్ పుల్యాల నాగిరెడ్డి క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఖోఖో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు టి శంకర్, పి ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్, తోకల పీతాంబ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఖోఖో చైర్మన్ పుల్యాల నాగిరెడ్డి

చంద్రబాబు విడుదలయ్యే వరకూ పోరాటం

మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల అయ్యేంతవరకు తమ పోరాటం ఆగదని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. బాబు గారికి తోడుగా మేము సైతం అంటూ శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, భాస్కర్ యాదవ్, రామాచారి తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** నియంత అయిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అంతం అందించడానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు అలుపెరుగని పోరాటం చేయాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని టిడిపి కార్యాలయ సమీపంలో పార్టీ అనుబంధ ఎరుకలి సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. నాయకులు ఈసారి ఎల్లయ్య, బాలగంగడు, జమ్ములయ, బాలు, కోవెలకుంట్ల దేవరకొండ రాజశేఖర్, రవికుమార్, మల్లికార్జున, రాఘవ, శివ, మహేష్ల ఆధ్వర్యంలో రిలే దీక్షలు నిర్వహించారు. వీరికి మాజీ ఎమ్మెల్యే సంఘీభావం తెలిపారు. అనంతరం ఎరుకలి సంఘం నాయకులకు టిడిపి నియోజకవర్గ నాయకులు బిసి రామనాథరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. కార్యక్రమంలో టిడిపి ఎస్టి సెల్ నంద్యాల జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు లాయర్ నాగేంద్ర రెడ్డి, ఖాదర్ బాషా, మంగంపేట శ్రీనివాసులు వేములపాడు గుర్రప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 24వ రోజుకు చేరుకున్నాయి. యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు, నంద్యాల మండల గ్రామ నాయకులు దీక్షల్లో పాల్గొన్నారు. యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. మేకల గొర్రెల ఫెడరేషన్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడారు. అనంతరం ధీక్షలో పాల్గొన్న వారికి నంద్యాల పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్ అహ్మద్, కౌన్సిలర్ మహబూబ్ వలి, పెద్దకొట్టాల కొండా రెడ్డి,విశ్వేశ్వర రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. నంద్యాల నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు విజయ గౌరి యాదవ్, 24 వార్డ్ ఇంఛార్జి చలపతి, విజయ శేఖర్, మాజీ ఎంపీపీ క్రాంతి కుమార్, పృథ్వి రాజ్, లక్ష్మీ రెడ్డి, శేషు, నాగభూషణం, మద్దిలేటి, రామాంజనేయులు, కీలరి వెంకటేశ్వర్లు, బిసి సెల్ శ్రీనివాసులు, గుర్రం లక్ష్మీ, శోభ రాణి, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు తొలగించేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని శ్రీశైలం దేవస్థానం మాజీ చైర్మన్ వంగాల శివరాం రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ బస్టాండ్ ఎదురుగా దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శి అబ్దుల్లాపురం బాష, మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, నాయకులు పుల్లారెడ్డి వెంకట్రావు, నాగూర్ ఖాన్ నబి పాల్గొన్నారు.

పాములపాడు : మండల కేంద్రంలో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించారు. టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జయసూర్య హాజరై దీక్షలను ఉద్దేశించి మాట్లాడారు. చంద్రబాబు ముత్యములా బయట పడతారని అన్నారు. దీక్షలలో టిడిపి మండల అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరరావు, రాయపాటి గోవిందు, చంద్రశేఖర్, మధు కృష్ణ లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర రెడ్డి, పి స్వాములు, కృష్ణయ్య, అబ్దుల్ హఫీజ్, జనార్దన్ రెడ్డి, సత్యనా రాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లింగస్వామి, హరిప్రసాద్, బాబు, జి ఎల్ గౌడ్, పత్తిపాటి శేఖర్,లేపాక్షి, మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.

నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలో 'అభివృద్ధికి సంకెళ్లు' నినాదంతో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి పటేల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ మౌలానా ముస్తక్ అహ్మద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని కోరారు. లాయర్ జాకీర్ హుస్సేన్, ముత్తు జావలి,మాజీ సర్పంచ్ ఖలీల్ బేగ్, లాడెన్, గని, హుస్సేన్,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.


దీక్షలో మాజీ మంత్రి అఖిల ప్రియకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు


చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎరకల సంఘం నాయకులు

టేక్ హోమ్ రేషన్ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - నందికొట్కూరు

వైయస్సార్ సంపూర్ణ పోషణ గర్భిణీలు, బాలింతలకు గొప్ప వరమని మున్సిపల్ వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి అన్నారు. శుక్రవారం అంగన్వాడి సెంటర్లు 17,20 నందు గర్భిణులకు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కింద ఒక నెలకు సరిపడా సరుకుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి హాజరై కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ ఆశీర్వాదమ్మ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలలో రక్తహీనత తగ్గించుటకు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ అన్ని రకాలుగా పనిచేస్తుందని అన్నారు. పోషకాహార పదార్థాలు తిని గర్భిణీ స్త్రీలు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి కే.మమత,ఏఎన్ఎం ఆర్. పద్మావతి,ఆశా కార్య కర్తలు కే. పుష్పలత, సి.దీవెనమ్మ,సత్యమ్మ, యశ్లీ నీలమ్మ,అంగన్వాడి టీచర్లు పి. రమణమ్మ,బి.వెంకటమ్మ, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.


సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

సమగ్ర సర్వే పట్ల విఆర్ఒపై ఆర్డిఒ ఆగ్రహం

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు


మండల పరిధిలోని పెద్దదేవలాపురం వీఆర్వో రామకృష్ణపై ఆర్డీవో దాసు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన గ్రామంలో పర్యటించి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పరిశీలించారు. ఈ క్రమంలో భూ సర్వేలో తప్పులు తలెత్తడం,రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడంలో వీఆర్వో నిర్లక్ష్యం వహించాడనే నేపంతో ఆర్డిఓ వీఆర్వో వద్దనున్న రికార్డులను స్వాధీనం చేసుకొని ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు స్థానిక రైతులు తెలిపారు. ఇదే విషయంపై విఆర్వో రామకృష్ణ మాట్లాడుతూ తన కుడికాలికి శస్త్ర చికిత్స చేయించుకున్నాని,అయినప్పటికీ రీసర్వే జరుగుతుండడంతో విధులకు క్రమం తప్పకుండా హాజరవుతున్నాని తెలిపారు.


క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న గుండం నాగేశ్వరరెడ్డి

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి క్రీడా దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. కీర్తిశేషులు శనివారపు లక్ష్మీదేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్డిఆర్ విద్యాసంస్థల అధినేత కొండారెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రూ. 50 వేలు విలువచేసే స్పోర్ట్స్ యూనిఫామ్, స్పోర్ట్స్ మెటీరియల్ను గుండం నాగేశ్వర రెడ్డి, ఎస్డిఆర్ విద్యాసంస్థల అధినేత కొండారెడ్డి లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శనివారపు కొండారెడ్డి మాట్లాడుతూ తమ తల్లి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థికి తమ ఇంటర్ కళాశాలలో విద్యను ఉచితంగా అందజేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్కు ధీటుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి చేశారని,అన్ని మౌలిక వసతులు కల్పించడం హర్షనీయమన్నారు. పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, ల్యాబ్లు, స్మార్ట్ బోర్డులు, బెంచీలు, అన్ని వసతులు కార్పొరేట్కు ధీటుగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో గుండం నాగార్జున రెడ్డి, గుండం సురేంద్రారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్, పిఇటి శ్రీనివాసులు, జిఎస్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.


రైతులకు విత్తనాలు అంద జేస్తున్న జడ్పిటిసి, ఎడి

సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో ఉన్న రైతులకు రాయితీపై శనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు ఆత్మకూరు ఏడి ఆంజనేయ, జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామ రైతు భరోసా కేంద్రం నందు గ్రామ సర్పంచ్ చందమాల శోభ లత అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ సబ్సిడీ విత్తనాలను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ప్రతి రైతు వేసిన పంటలను ఈ కేవైసీ చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శేషు, ఎంపీఈఓ పల్లవి, గ్రామ రైతులు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** మండలంలోని మల్యాల గ్రామంలో రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఎల్ల నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం రైతన్నల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో షేక్షావలి, గ్రామ వ్యవసాయ సహాయకుడు శాంతరాజు, స్వాములు,రైతులు పాల్గొన్నారు.


పిల్లలఎదుగుదలకు ఫుడ్ అవసరమో ఎమ్మెల్యేకు వివరిస్తున్న ఐసిడియస్ విజయ


వృద్ధురాలికి కళ్లజోడు పెడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్


మాట్లాడుతున్న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి


చాగలమర్రి : చికిత్సలను పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు

పేదల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రాష్ట్రంలో పేదల ఆరోగ్యం పట్ల వైసిపి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నడానికి నేడు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమే నిదర్శనమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలోని రెండవ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవలను వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఓబులేసు, ఎంపిడిఒ సుగుణ శ్రీ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయ, పంచాయతీ కార్యదర్శి అక్బర్ వలి, డాక్టర్ అశ్రఫ్ వలి, డాక్టర్ నారాయణ రెడ్డి, సిహెచ్ఒ మల్లేశ్వరి, ఎఎన్ఎం లలిత, తులసి, వైస్ సర్పంచి శివ లలిత, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక సచివాలయము-1లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఆరోగ్యంపై ఏర్పాటు చేసిన పలు ఆరోగ్య కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ సున్నిపెంటలో ప్రతి సచివాలయానికి ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి ఏఎన్ఎం, వాలంటీర్లు, గృహ సాధనలు పలు అవసరమగు పరీక్షలు నిర్వహించే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టార న్నారు. ప్రతి మండలములో రూ.40 వేలు విలువచేసే ఇంజక్షన్ ఉచితంగా అందుబాటులో ప్రభుత్వము తెచ్చిందని వివరించారు. శ్రీశైలం మండలాన్ని అభివృద్ధి చేశాను అనిపిస్తేనే, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మళ్లీ కావాలనుకు నేవారు తనను ఆదరించి ఓట్లు వేయండని కాలనీవాసులను కోరారు. కాలనీకి మరో రూ.1.70 కోట్ల శాశ్వత మంచినీటి సమస్యను తీర్చడానికి ప్రతిపాదనలు పంపామని, శ్రీశైలానికి ప్రత్యేక పైపులైను రూ.10 కోట్లతో ప్రతిపాదనలూ సిద్ధం చేశానని వివరించారు. కార్యక్రమంలో తాసిల్దార్ రాజేంద్ర సింగ్, సచివాలయం కార్యదర్శి బాలునాయక్, ప్రభుత్వ డాక్టర్లు, స్థానిక వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయ మని, అందులో భాగమే జగనన్న ఆరోగ్య సురక్ష అని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. మండలంలోని రుద్రవరం గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరై సురక్ష ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. కంటి అద్దాలను పంపిణీ చేసి, మెడికల్ కౌంటర్లను పరిశీలించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపికృష్ణ, సర్పంచ్ రామస్వామి, ఈఓఆర్డి శ్రీనివాసులు నాయుడు, డిప్యూటీ తాసిల్దార్ పటాన్ బాబు, మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి, ఎంఈఓ బాలాజీ నాయక్, సూపర్వైజర్ లలితా ప్రభావతి, వైసిపి మండల నాయకులు రమణారెడ్డి, డైరెక్టర్ రామసుబ్బయ్య, జూటూరు మధు, భూమా రాముల మ్మ, రాజన్న మాలిక్ బాష, జబ్బారు, ఇస్కాల సర్పంచ్ మౌలాలి, దానమయ్య తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచు మళమ్మ ఇన్చార్జి తహసీల్దార్ పెద్దన్నల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. జెడ్పీటిసి సోమల సుభాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మేరి, నాగంపల్లి సింగిల్విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ గౌస్, వైసిపి మండల కన్వీనర్ కె. సుధాకర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, వైద్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాడని సర్పంచ్లు లక్ష్మీదేవి, శ్రీలక్ష్మి బాయి,ఎంపిపి వీరభద్రుడు,ఎంపీటీసీ రాజేశ్వరిలు తెలిపారు. మండలంలోని శెట్టివీడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూబ్దౌల పర్యవే క్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సచివాల య పరధిలోని శెట్టివీడు,కేపి తాండా, జ్ఞానాపురం,కదిరిపురం గ్రామాల ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జేసిఎస్ జిల్లా అధ్యక్షుడు బాబులాల్,వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్రెడ్డి, ఎంఈఓ న్యాంతుల్లా,పంచాయితీ కార్యదర్శి స్వప్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీలమ్మ, సిహెచ్ఓ తదితరులు పాల్గొ న్నారు. **బేతంచర్ల :** పేద ప్రజలందరికీ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని వైసిపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో సర్పంచ్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో బాబుల్ రెడ్డి పాల్గొన మాట్లాడారు. ఎంపీడీవో దస్తగిరి బాబు, ఖాజా హుస్సేన్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళి కృష్ణ, మండల కన్వీనర్ కుంచే తిరుమలేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - పగిడ్యాల

కుల వివక్షత పోరాట సమితి సంఘం ఏర్పడి 25 సంవత్సరాల పురస్కరించుకొని మండల కేంద్రం పగిడ్యాలలో శుక్రవారం కెవిపిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధం ఉశే నాలం, జిల్లా కార్యదర్శి రామదాసు కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 1998 అక్టోబర్ 2న కుల వివక్షత పోరాట సమితి సంఘం ఏర్పడిందని, నాటి నుంచి దళితులపై జరుగుతున్న దాడులపై అత్యాచారాలపై, కుల వీక్షతపై కెవిపిఎస్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. అంటరానితనం నిర్మూలనకై కీలక పాత్ర పోషిస్తూ దళితులకు అండగా ఉంటోందన్నారు. దేశంలో జరుగుతున్న దళితుల దళిత మహిళల పై దాడులపై అసెంబ్లీలో పార్లమెంటులో చర్చించి దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న కెవిపిఎస్ నాయకులు


బేతంచెర్ల కందకం దగ్గర పనులను పరిశీలిస్తున్న నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి

బేతంచర్ల అన్ని విధాలుగా అభివృద్ధి

-నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల నగర పంచాయతీనీ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అన్నారు. బేతంచెర్ల పట్టణంలోని కందకంలో రూ.3.70 కోట్లతో జరుగుతున్న పను లను చైర్మన్ చలం రెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ సీతా రామ చంద్రుడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందకం పనులు పూర్తయిన తర్వాత ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో డ్రైవర్స్ కాలనీ సమీపంలో మంచి ఆహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేయడం జరుగుతుందని వారన్నారు.

పాము కాటుకు మహిళ మృతి

ప్రజాశక్తి - గడివేముల

మండలంలోని చిందుకూరు గ్రామానికి చెందిన జంగటి లక్ష్మీదేవి (40) పాము కరిచి కోలుకోలేక శుక్రవారం నాడు మృతి చెందింది. మృతురాలి భర్త జంగంటి గోపాల్ తెలిపిన వివరాల మేరకు మృతురాలు జంగటి లక్ష్మీదేవి గత నెల 29వ తేదీన గని గ్రామానికి చెందిన రైతు వెంకటేశ్వర్లు చెందిన పత్తిపొలంలో పత్తి తీయుటకు కూలీ వెళ్లింది. పొలంలో పత్తి తీస్తుండగా మధ్యాహ్న రెండు గంటల సమయంలో గుర్తు తెలియని విష పాము కరువగా చికిత్స నిమిత్తం కర్నూల్ నందు అమ్మీలియో ఆసుపత్రికి తరలించారు. కొలుకోలేక శుక్రవారం నాడు మృతి చెందింది. భర్త జంగటి గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బిటి వెంకటసుబ్బయ్య తెలిపారు.


మృతి చెందిన మహిళ

జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - పాములపాడు

ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపికైయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్రస్థాయికి అండర్ -19 విభాగంలో వాలీబాల్లో స్ఫూర్తి, సాఫ్ట్ బాల్లో సుమంత్, అంబేద్కర్, నెట్ బాల్లో నబి రసూల్, రవి, త్రోబాల్లో హేమంత్, అర్జున్, మహేష్ ఎంపిక కాగా.. అండర్- 17 విభాగంలో త్రో బాల్లో మనోజ్, కోనపల్లి చరణ్, 400 మీలో చరణ్, అండర్ -14 త్రో బాల్ విభాగంలో ఈశ్వర్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన వారిని అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి విన్నర్స్గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయుడుని కె. సాయికృష్ణ పాల్గొన్నారు.

